# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం । 6 । జూలై । 2023 । పేజీలు : 7




## ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– పోస్టల్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ సందీప్**



**హుజూర్‌నగర్,జూలై5,మనంన్యూస్:** పట్టణంలోని ఉప తపాలా కార్యాలయంలో పునఃప్రారంభించిన ఆధార్ నమోదు కేంద్రాన్ని పరిసర ప్రాంతప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి. సందీప్ అన్నారు. బుధవారం స్థానిక ఉప తపాలా కార్యాలయంలో కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఆధార్ సవరణలో భాగంగా 10సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఆధార్‌కార్డును నవీకరించుకోవాలని తెలిపారు. ఈ నమోదు కేంద్రంలో పేరు, పుట్టినతేది, చిరునామా, మొబైల్ నెంబర్, వేలిముద్రలు, ఫోటో మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ సబ్ పోస్టుమాస్టర్ షేక్. ఖాజామీయా, తపాలా సిబ్బంది దేవదాస్, మహేష్, పోస్టుమెన్‌లు కల్పన, నరేష్, గణేష్, నరేందర్ పాల్గొన్నారు.

# రైస్ మిల్లుపై సివిల్ సప్లయ్ అధికారుల దాడులు..!



- రెండు గంటల పాటు తనిఖీలు
- రైస్ శాంపిల్స్ సేకరణ..!
- షిఫ్టింగ్ పై రికార్డులు, ఇతర వివరాల సేకరణ
- జేసీకి రిపోర్ట్ ఇచ్చేందుకు సిద్ధమైన అధికార యంత్రాంగం

**మిర్యాలగూడ జులై 05 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు వద్దగల రైస్ మిల్లులో ఏఎస్ వో యశ్వంత్ , తహసీల్దార్ అనీల్, డీటీ రామకష్ణారెడ్డి సహా అధికారుల బందం ఈ నెల 4వ తేదీన ఆకస్మిక తనిఖీలు చేపట్టింది.కాగా హుజూర్ నగర్, మిర్యాలగూడ, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడి రైస్ మిల్లుకు పెద్ద ఎత్తున రేషన్ బియ్యం తరలించి డంప్ చేశారన్న విషయమై వారం రోజుల క్రితం లోకల్ సివిల్ సప్లై ఆఫీసర్లు ఈ మిల్లులో తనిఖీలు చేశారు.పీడీఎస్ బియ్యం స్టాక్ ఉన్నట్లు గుర్తించిన అధికారులు వాటిని పీడీఎస్ బియ్యమే నని నిర్ధారించేందుకు శాంపిల్స్ తీసుకున్నప్పటికీ వాటిని టెస్ట్ లకు పంపలేదు. అవి బయట నుంచి వచ్చిన పీడీఎస్ బియ్యమా లేక సీఎంఆర్ కోటా కింద భర్తీ చేసేందుకు మిల్లింగ్ చేసిన బియ్యమా అనేది తేల్చే వరకు తాము గుర్తించిన బియ్యం స్టాక్ ను ఎక్కడికి తరలించవద్దని లోకల్ సివిల్ సప్లై అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ సదరు మిల్లు యాజమాన్యం ఇదే మిల్లులో మరో చోటికి బియ్యం షిఫ్ట్ చేయటం గమనార్హం.అవి బయట నుంచి సేకరించిన పీడీఎస్ బియ్యం కాకుండా మిల్లు బియ్యమే అయితే అధికారులు చెప్పిన స్టాకును ఎందుకు తరలించారు అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మిల్లులో అధికారులు చెప్పిన ప్రాంతం నుంచి బియ్యం షిఫ్ట్ చేయడంపై ఉన్నతాధికారులకు..

2లో

## అవకాశం ఇవ్వండి అభివృద్ధికి కృషి చేస్తా

**- ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత**




**గుండాల, జూలై 5(మనం న్యూస్) :** ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివద్ధికి కషి చేస్తానని ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు బుధవారం రోజున మండలంలోని వంగాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం గుర్జుబావి పాచిర్ల గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన అంబాల గ్రామంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ను ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించారని ముఖ్యమంత్రి కేసీఆర్ అండదండలతో గ్రామాలలో సిసి రోడ్లు డంపింగ్ యార్డులు త్రాగునీరు స్మశానవాటికలు నర్సరీలు పల్లె ప్రకతి వనాలతో గ్రామాలు పచ్చగా ఉన్నాయని మరోసారి ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇస్తే మరింత అభివద్ధి పరుస్తానని తెలిపారు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దష్టి ద్వారా సంపన్న రాష్ట్రంగా ఏర్పడిందని గోదావరి జలాలతో రైతులకు సాగునీరు అందిస్తూ వరి సాగులో రైతులు దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగారని అన్నారు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం వెనుకబడి ఉండేదని ప్రత్యేక రాష్ట్రంలో..

2లో...

## విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**భువనగిరి, జూలై 5 (మనం న్యూస్):** విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, పఠనాసక్తిని పెంచుకోవాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి అన్నారు. బుధవారం నాడు భువనగిరి మండలం చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ లైబ్రరీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులలో పఠనాసక్తిని, చదువు పట్ల ఆసక్తిని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు క్రమం తప్పకుండా పుస్తకాలను చదువాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న పఠానోత్సవ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యం పెరిగేందుకు వీలుగా బుధవారం బోధన కార్యక్రమాల ద్వారా బిగ్గరగా ధారాళంగా చదవించడం జరిగిందని, తద్వారా విద్యార్థులలో పఠనా నైపుణ్యాలు పెంపొందాయని, బుధవారం బోధన కార్యక్రమం విజయవంతం అయ్యిందని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్రం మొత్తం గత జూన్ 26 నుండి ఈనెల 31 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో పఠనోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించి వారిలో నైపుణ్యాలను వెలికితీయడమే దీని లక్ష్యమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పఠనం చాలా ముఖ్యమైన అంశమైనందున ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రోత్సహించాలని, అలాగే పాఠశాలల్లో ఉన్న లైబ్రరీ బుక్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులలో ధారాళంగా చదవడంతోపాటు చక్కటి చేతిరాత అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టుగా పీపుల్ ఫర్ ఇండియా వారు మొబైల్ లైబ్రరీ ద్వారా భువనగిరి మండలంలోని పాఠశాలలకు బుక్స్ అందిస్తున్నారని, ప్రతి వారం వచ్చి కొత్త పుస్తకాలు ఇవ్వడం జరుగుతున్నందున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించడానికి మొబైల్ లైబ్రరీని ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. పాఠశాలలో పఠనోత్సవం, బుధవారం బోధన కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ విద్యార్థులను తగిన విధంగా తర్ఫీదు చేయడానికి ఒక ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎస్.భాస్కర్, ఉపాధ్యాయ బృందాన్ని, అలాగే బుధవారం బోధనలో బాగా చదువుతున్న విద్యార్థులను, సమన్వయంతో పాఠశాల అభివృద్ధి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులను, అలాగే స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు తమ పిల్లలను ఇదే ప్రభుత్వ పాఠశాలలో...

2లో...

# ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే బరిలో ఉంటా

**హాలియా, జులై 05 మనం న్యూస్:** తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి రాష్ట్ర సాధనకై ఉద్యమించిన తనకు రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం కల్పిస్తే బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నామని చింతల వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. బుధవారం హాలియాలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో వివిధ మండలాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసే సమయంలో తెలంగాణ ఏర్పాటుకు చేపట్టిన ఉద్యమంలో తమ వంతు పాత్ర చేపట్టినట్లు చింతల వెంకటేశ్వర్లు యాదవ్ చెప్పారు. చదువుకున్న రోజుల్లో కూడా తెలంగాణ ఏర్పాటుకు సాధనలో చేపట్టిన పలు ఉద్యమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన తర్వాత 2002 నుంచి తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన అనేక ఉద్యమాలలో కీలకంగా పనిచేసినట్లు చెప్పారు. ఇప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2002లో సాగు నీటి కోసం చేపట్టిన పాదయాత్రలో హాలియా నుంచి సాగర్ వరకు కెసిఆర్ పాదయాత్రలో పాల్గొన్నట్లు గుర్తు చేశారు. 2010 నుంచి జరిగిన సకలజనుల సమ్మెలో సాగర్ నియోజకవర్గం రాజకీయ జేఏసీ చైర్మన్గా పనిచేసి తెలంగాణ సాధనలో తన వంతు పాత్ర పోషించినట్లు చెప్పారు. 2021 లో జరిగిన ఉప ఎన్నికల్లో కూడా పార్టీ అధిష్టానం నుంచి తనకు పిలుపు వచ్చినప్పటికీ అప్పుడున్న పరిస్థితుల్లో తాను ముందుకు రాలేకపోయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నప్పటికీ అధిష్టానం ఆదేశిస్తే ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి పార్టీ అభ్యర్థిగా రానున్న ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రాంత వాసిగా అన్ని మండలాలపై రాజకీయంగా మంచి



పట్టు సాధించినట్లు అందువలన రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని కూడా అధిష్టానం దృష్టిలో పెట్టుకొని అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. అలుగుల చిన్న వెంకటరెడ్డి ఆర్పనబోయిన వెంకన్న గోవిందు చిలకల కాశి పంగ గోవిందు కృష్ణారెడ్డి కామసాని శేఖర్ రెడ్డి పంగ శీను గుండెబోయిన నరేష్ కనకరాజు బ్రహ్మం బోలెపల్లి నరేష్ నాగరాజు కోటేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మాత జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ ఫ్రూట్స్ పంపిణీ



**కోదాడ జులై 05 మనం న్యూస్:** తెలంగాణ బీసీ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ నాయుడు దేశినేని వారి కుమార్తె ఆరోగ్య మాత జ్ఞాపకార్థం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో మరియు శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో బ్రెడ్స్,ఫ్రూట్స్,స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాప జ్ఞాపకార్థం నేను అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటానని అన్నారు. దీనిలో భాగంగానే నేడు ప్రభుత్వ హాస్పిటల్లో పేషెంట్లకు మరియు శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో మానసిక విద్యార్థులకు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ సురేష్ నారాయణ, బీఎస్పీ అనంతగిరి మండల అధ్యక్షులు నూకల గోపాలస్వామి యాదవ్,హాస్పిటల్ సిస్టర్ జ్యోతి,సిబ్బంది మణెమ్మ,జానయ్య,బత్తుల కోటి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**హాలియా, జులై 05 మనం న్యూస్:** హాలియా పట్టణంలోని సాయిబాబా దేవాలయం కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుందూరు జై వీర్ రెడ్డి గారు పూజలో పాల్గొనడం జరిగినది, ఆలయ పూ జారి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది, తదనంతరం కమిటీ చైర్మన్ తేలుప్రోలు శేఖర్ గారు మరియు కమిటీ సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించడం జరిగినది.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను నియంత్రించాలి..!

### – డీఈవో భిక్షపతికి వినతి



**మిర్యాలగూడ జులై 05 (మనం న్యూస్)** :ప్రభుత్వ స్కూళ్ల లో వసతుల కల్పనతో పాటు ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను నియంత్రించాలని కోరుతూ బుధవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో భిక్షపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్ల కు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ యూనిఫామ్స్ తక్షణమే సరఫరా చేయాలని కోరారు. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ స్కూళ్ల పర్మిషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సతీష్ సందీప్, ఆర్ రమేష్ నాయక్, నూకపంగు కాశయ్య, శోభన్,అనుముల సైదులు,చిలకల వెంకన్న తదితరులు ఉన్నారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా, జులై 05 మనం న్యూస్:** అనుముల మండలం, మదారి గూడెం గ్రామానికి చెందిన (కుందారపు వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే ఆఫీస్ సిస్టమ్ ఆపరేటర్) గారి మాతృమూర్తి కుందారపు పార్వతమ్మ గారు అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన లినాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు,ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, స్థానిక సర్పంచ్ కుందారపు సైదులు, మార్కెట్



డైరెక్టర్లు పోశం శ్రీనివాస్ గౌడ్, పొదిల్ల శ్రీను,పేరూరు సర్పంచ్ నాగరాజు, దేవస్థానం చైర్మన్ రాయనబోయినా రామలింగయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్ము సైదులు,రావుల పాటి వెంకయ్య,రామావత్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి మృతి బాధాకరం

**పెద్దఅడిశర్లపల్లి జులై 05(మనం న్యూస్):** దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పిఏపల్లి మండలం కోదండపురం గ్రామానికి చెందిన వంటెద్దు శ్రీనివాస్ రెడ్డి మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం పిఏపల్లి మండలం కోదండపురం గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారిలో మనో ధైర్యాన్ని నింపారు. శ్రీనివాస్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంపీపీ



వంగల ప్రతాప్ రెడ్డి, పిఏ,సీఎస్ చైర్మన్ వెల్లుగురి వల్లపు రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు,శీలం శేఖర్ రెడ్డి,ఎర్ర యాదగిరి,బురం గురవయ్య,రమావత్ జగన్,బొడ్డుపల్లి కృష్ణ,అంజి రెడ్డి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్లుపై సివిల్ సప్లయ్ అధికారుల దాడులు

(మొదటి పేజీ తరువాయి)

..సమాచారం అందటంతో అధికారుల బందం సుమారు రెండు గంటల పాటు మిల్లులోనే ఉండి తనిఖీలు చేసి అసలు ఈ మిల్లుకు ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం ఎంత..? సీఎంఆర్ కోటా భర్తీ వివరాలను, అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టాక్ ఎక్కడుందో చెప్పాలని ఏదైనా తేడా వస్తే అనుకూలంగా వ్యవహరించే పరిస్థితి ఉండదని అధికారులు మిల్లర్ కు తేల్చి చెప్పడంతో మిల్లులోనే దాచిన పీడీఎస్ బియ్యం స్టాకు డంప్ ను మిల్లరే స్వయంగా చూపించగా శాంపిల్స్ ను తీసుకున్నట్లు సమాచారం.రెండు రోజుల వ్యవధిలో అన్ని టెస్ట్ లు చేసి జేసీ కి నివేదిక అందించనున్నట్లు తనిఖీ అధికారులు వెల్లడించారు.

## విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

చదివిస్తున్నందుకు అభినందించారు. తదుపరి మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ మాట్లాడుతూ, మన ఊరు మన బడి క్రింద పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు సమకూరుతున్నందున, ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, రాగిజావ తదితర విద్యార్థులకు ఉపయోగపడే చర్యలు తీసుకున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్లు పెరగడానికి కృషి చేయాలని, ఈ సంవత్సరం పదవ తరగతిలో వంద శాతం ఫలితాలతో పాటు ఎక్కువ మంది విద్యార్థులు పదికి పది జిపిఎ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపిపి నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, సర్పంచ్ చిన్నం పాండు, ఎంపిటిసి కొండల్ రెడ్డి, స్కూలు మేనేజిమెంట్ కమిటీ చైర్మన్ కె.భాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పి.వెంకట్రామిరెడ్డి, వనజ, రాజకుమారి, సయ్యద్ అలీ, ఎం. వేణుగోపాల్, పి.యాదగిరి, బి. సుజాత, పి.సువర్ణ, కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధికి కృషి చేస్తా



(మొదటి పేజీ తరువాయి)

..24 గంటల కరెంటు త్రాగునీరు సబ్బండ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చేశారని అన్నారు కల్లబొల్లి మాటలతో ప్రతిపక్షాలు ప్రజల దగ్గరకు వచ్చి ఓటు అడిగే హక్కు లేదని వారిని ప్రజలు నమ్మితే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తారని ఆరోపించారు రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండాలంటే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జడ్పిటిసి గోల్కొండ లక్ష్మి రాములు జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్ వైస్ ఎంపీపీ మహేందర్ ఎంపీటీసీ కోరని నరేష్ సర్పంచులు పాల అబ్బులు పందుల రేఖ బాసిరెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి మందడి రామకష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సంఘ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# భాజపాతోనే సుస్థిర పాలన సాధ్యం: ఎమ్మెల్యే ఈటల రాజేందర్

.....ఎన్నికల ఛైర్మన్‌గా ఈటల రాజేందర్ నియామకం



**చింతపల్లి జూలై 5(మనం న్యూస్):**భాజపాతోనే సుస్థిర పాలన సాధ్యమయిందని హుజురాబాద్ శాసనసభ్యులుఈటల రాజేందర్ అన్నారు.ఈటల రాజేందర్‌ను రాష్ట్ర ఎన్నికల నిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా నియమంచిన నేపథ్యంలో చింతపల్లి మండల భాజపా అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం శాల్వతో సన్మానించిశుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.....సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో అవినీతికీ చిరునామాగా మారిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళు, నియామకాలు ఉద్యోగాలు, ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మోసపూరితమైన మాటలతో అధికారం చేపట్టి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటూ అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దేశ చరిత్రలో అగ్రగామిగా నిలిచరని ఆయనఅభిప్రాయం వ్యక్తం చేశారు.సన్మానించిన వారిలో పోలేపల్లిరాంనగర్ గ్రామ సర్పంచి కాసోజు బ్రహ్మచారి, భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్ రెడ్డి, గొట్టే పర్వతాలు, సందపట్ల లక్ష్మణ్ సాగర్, పోలగోని బాల్‌రాజ్,పిట్టల శ్రీను, పాల్గొన్నారు.

# పేద విద్యార్థులు విద్యకు దూరం




**సూర్యాపేట టౌన్ జూలై 05 మనం న్యూస్:** ప్రైవేటు కళాశాలలో అధిక ఫీజులు చెల్లించలేని పేదబడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డీగ్రీ యిడెడ్ కళాశాలను ప్రభుత్వ కాలేజీగా మార్చాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని కళాశాల ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... 1971 లో ప్రారంభమైన ఎస్వీ డీగ్రీ కళాశాల 50 ఏళ్లకుపైగా అవుతుందని, ఇప్పటి ప్రైవేటు విద్యా సంస్థలు నడపడం, సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని పెట్టడం మూలంగా పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. ఈ కాలేజీలో విద్యనభ్యసించడానికి దూర ప్రాంతాల నుండి విద్యార్థులు ఇక్కడికి వస్తున్నారని సంబంధిత అధికారులు ఇప్పటికైన చొరువ తీసుకుని ప్రభుత్వ కళాశాలగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బట్టిపల్లి పరమేష్, వేణు, ప్రశాంత్, సిద్ధు, మహేష్, వీరు, రంజిత్, బాలు పాల్గొన్నారు.

# బీసీల రాజకీయ ప్లినరిని విజయవంతం చేయాలి



**సంస్థాన్ నారాయణపురం,జులై 05,(మనం న్యూస్):** ఈ నెల 15న హైద్రాబాద్ జరగనున్న బిసిల రాజకీయ ప్లినరి సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గణం నర్సింహ్మా ప్రతిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు అనుసరించవల్సిన విధి విధానాలపై చర్చించి బీసీల భవిష్యత్తు కార్యచరణ ప్రకటించేందుకు పదివేల మంది బీసీ ప్రతినిధులతో బీసీ ల రాజకీయ ప్లినరిని నిర్వహించనున్నట్లు తెలిపారు.వచ్చే ఎన్నికల్లో జనాభా తమాషా ప్రకారం టీకెట్లు ఇస్తామని చెప్పకుండా రాయితీలు సంక్షేమ పథకెఆలు బిసి డిక్లరేషన్ అంటూ రాష్ట్రంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. బీసీల రాయితీలతో రాజీ పడకుండా రాజ్యాధికారమే అంతిమ లక్షంగా రాజకీయ ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్లీనరికి పెద్ద ఎత్తున ప్రతినిధులందరు తరలి రావాలని కోరారు.

# అప్పిరెడ్డి చేసిన కృషి మరువలేనిది



**సూర్యాపేట టౌన్, జూలై 05 మనం న్యూస్:**
సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చల్లా అప్పిరెడ్డి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీర ని లోటని, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం అనారోగ్యంతో బాదపడుతు మృతి చెందిన అప్పిరెడ్డి మృతి చెందటంతో ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ పతాకం, పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వీర తెలంగాణ విప్లవ పోరాటంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అదేవిధంగా యుటి ఎఫ్ నాయకుడిగా పనిచేసి ఆ సంఘం విస్తరణకోసం ఆయన చేసిన కృషి మరువలేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మల్లు నాగార్జునరెడ్డి, వెంకటేశ్వర్లు, గోవింద్, వెంకట్రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి:ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్



**చింతపల్లి, జూలై 5(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో మాజీ జడ్పీఛైర్మన్ నేనావత్ బాలునాయక్‌కు ప్రజలందరూ సంపూర్ణ మద్దతు తెలిపి దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగర వేయుటకు కృషి చేయాలని ఎంపీపీ కొండూరిభవానీ పవన్ కుమార్ అన్నారు. చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) ఎంపీపీ స్వగృహంలో బుధవారంజాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్, రాష్ట్ర కార్యదర్శికొర్రా రాంసింగ్ నాయకులను ఎంపీపీ, యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాల్వాలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండి.రహీం, మునుకుంట్ల చిన్నశేఖర్, మొగుతాల మహేష్‌గౌడ్ , ఇమ్రాన్, గొదుకొండ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడకంటీ శివ, పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**తిరుమలగిరి జూలై 05 మనం న్యూస్:** పట్టణ వాస్తవ్యులు ఎంకోజు యాకాచారి క్యాన్సర్‌తో బాధపడుతూ మృతిచెందారు. మృతుని కుటుంబానికి విశ్వకర్మ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారోజు సోమచారి బుధవారం రూ. 7వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి పిల్లల చదువులకు తమ వంతు సాయం చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాళ్లబండి సదానందం చారి, లింగా చారి, వెంకన్నచారీ, ఉపేంద్ర చారి, రమేష్‌చారి, చంద్రశేఖర్, మురళీ, వెంకటేశ్, రాముచారిలు తదితరులు పాల్గోన్నారు.

# మెడికల్ దుకాణం ప్రారంభం



**తిరుమలగిరి జూలై 05 మనం న్యూస్:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో రమేష్ ఏర్పాటు చేసిన నూతన మెడికల్ దుకాణాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ ఎర్ర శోభ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొర్ర ప్రవీణ్, అంజయ్య, శ్రీనివాస్, దయాయాదవ్, లింగయ్య, ఉపేందర్, తదితరులు పాల్గోన్నారు.

# ఈటెలను కలిసిన బాజాపా నాయకులు



**తిరుమలగిరి జూలై 05 మనం న్యూస్:** బాజాపా ఎన్నికల నిర్వహణ చైర్మన్‌గా నియమితుడైన హుజూరబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంద్రను ఆ పార్టీ నాయకులు బుధవారం హైదారాబాద్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈటెలను కలిసిన వారిలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, బాజాపా జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డి, యశ్వంత్, కళ్యాణ్‌చంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, మహీంధర్ పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే గాదరి కిషోర్ ను కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గం

**మోత్కూర్, జూలై 05 మనం న్యూస్‌:**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ నూతనంగా ఏర్పాటైన కార్యవర్గం బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే, శాలువాతో సన్మానించడం ఈ సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలో రెడ్ క్రాస్ భవనానికి నాలుగు గుంటల స్థలాన్ని ఇవ్వడంతో పాటుగా కొన్ని నిధులు కూడా కేటాయిస్తానని హామీ ఇచ్చారు. 7వ తేదీన నూతన భవన నిర్మాణానికి శ్రీ గాదరి కిషోర్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసేందుకు వస్తానని హామీ ఇచ్చారు. రెడ్ క్రా లో స్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి. మేఘా రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎస్ ఎన్ చారి, మోత్కూరు మండల కమిటీ అధ్యక్షులు ఓ. సత్య నాథ్, కార్యదర్శి మెట్టుమంగేష్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి, కోశాధికారి బుస్స రవి , ప్రతినిధులు అనిల్ చేపూరి, బాలెంల మధు, అశోక్ ,డాక్టర్ చంద్రమౌళి, ఎస్ భాస్కరాచారి, టి ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.



# నేడు సంక్రమిత వ్యాధుల దినోత్సం

**సూర్యాపేట టౌన్, జూలై 05 మనం న్యూస్‌:** ప్రభుత్వ పశువైద్యశాలలో సంక్రమిత వ్యాధుల దినోత్సవాన్ని నేడు(గురువారం) నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ ప్రాంతీయ పశువైద్యశాల డా. పి జానయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పశువులు, పక్షుల నుండి మానవాళికి వ్యాప్తి చెందే వ్యాధులను జూనొటిక్ వ్యాధులంటారని, తెలుగులో సంక్రమిత వ్యాధులు అంటారని, దీనిపై కుక్కలు, పక్షుల, ఇతర సాధు జంతువుల యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని ఉదయం 09 గం. నుండి మధ్యాహ్నం 01 వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# గృహలక్ష్మి పథకంలో ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఇవ్వాలి

### – సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




**హుజూర్‌నగర్,జూలై5,మనంన్యూస్‌:**
తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ. 3లక్షలు కాకుండా రూ. 5లక్షలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన హజరై మాట్లాడుతూ.... గృహలక్ష్మి పథకం క్రింద రూ. 3లక్షలు కేటాయిస్తే ఆ డబ్బులు దేనికి సరిపోవని ప్రభుత్వం పునరాలోచన చేసి రూ. 5లక్షలు పెంచాలన్నారు. రేషన్‌కార్డులు కొత్తవి మంజూరు చేయాలని, దళితబంధు, బీసీ రుణాలలో రాజకీయా నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన వారిని గుర్తించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, చిలకరాజు శ్రీను, జక్కుల శ్రీనులు పాల్గొన్నారు.

# డబుల్ లైన్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మునుగోడు ఎమ్మెల్యేప్రభాకర్ రెడ్డి



**చండూర్, జులై 5 ( మనం న్యూస్ ):**
ఎమ్మెల్యే మాట్లాడుతూ మొన్న జరిగిన మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా గారి, మినిస్టర్ జగదీష్ రెడ్డి గారి ఆశీర్వాదంతో నెరవేర్చుకుంటున్నాం. చండూర్ మున్సిపాలిటీకి 30 కోట్ల తో డబుల్ లైన్ల రోడ్, బటర్ ఫ్లై లైటింగ్ సిస్టమ్, డివైడర్ ల పనులకు శంకుస్థాపన చేసారు, మాట తప్పకుండా ఉప ఎన్నిక లో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధి చూసి అభినందిచాల్సింది పోయి అనవసర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. అనంతరం వాడ వాడలో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చండూర్ పట్టణంలోని అంగడిపేటలో తిరిగి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు.

# మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు సంక్షేమ హాస్టలలో అవకాశం కల్పించాలి

### ఎస్. ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు బుర్రు.అనిల్ కుమార్




**మోత్కూర్,జులై 5 ( మనం న్యూస్ ):**
భారత విద్యార్థి ఫెడరేషన్-ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో స్థానిక మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బుధవారం సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్. ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు అందరూ ప్రభుత్వ కళాశాలో చదువుకొని ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేయాలని కోరారు,అదే విధంగా మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలో చదివే విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ లో అవకాశం కల్పించాలని కోరారు ఎందుకు అంటే మండల వ్యాప్తంగా బస్ సౌకర్యం లేక విద్యార్థులు చదువుకు దూరం అతున్నారని అన్నారు.విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే విద్యార్థుల కోసం ప్రభుతం ఆలోచించి విద్యార్థులకు న్యాయం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్. ఎఫ్.ఐ. గా రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్. ఎఫ్.ఐ. మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్,అఖిల్,అమర్, పాల్గొన్నారు.

# సివిల్ కోడ్ చట్టానికి వ్యతిరేకంగా ధర్నా

**నల్గొండ, జులై 5 (మనం న్యూస్ ):** యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సయ్యద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో సివిల్ కోడ్ చట్టానికి వ్యతిరేకంగా క్లాక్ టవర్ సెంటర్లో ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ లీడర్ ముంతాజ్ అలిగారు మాట్లాడుతూ ఈ చట్టం భారతదేశం సార్వభౌమాధికారాన్ని సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీసే విధంగా ఉందని కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు మాజీ కౌన్సిలర్ సీనియర్ లీడర్ ఈ బిల్లు ముస్లిం పర్సనల్ లా కు వ్యతిరేకంగా ఉందని కాబట్టి దీనిని ముక్తకంఠంతో వ్యతిరేకించాలని తెలిపారు యూనైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధన కార్యదర్శి చాంద్ పాష గారు మాట్లాడుతూ ఆదివాసి పోడు భూములను గుంజుకోవాలని ఈ బిల్లు తీసుకురావడం జరిగింది యూనిఫామ్ సివిల్ కోడ్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనియెడల ముస్లిం మైనార్టీ ప్రజానీకం దేశ నలుమూలల కేంద్ర ప్రభుత్వానికి మరియు లా కమిషన్ ఆఫ్ ఇండియా కి వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకోలు చేయడానికి ఈ చట్టాన్ని అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని లేనియెడల ముస్లిం మైనార్టీలు ఈ ఆయా పార్టీలకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉందని, ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసినందుకు ముస్లిం ప్రజానీకానికి రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ తాజుద్దీన్ ధన్యవాదాలు తెలుపడం జరిగింది. కాంగ్రెస్ సీనియర్ లీడర్ షరీఫ్ గారు యూనైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి నజీర్ యూనైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లాఉపాధ్యక్షుడు జావేద్ యూనైటెడ్ మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా ప్రధన కార్యదర్శి సద్దాం హుస్సేన్ బీఎస్పీ పట్టణ మైనారిటీ కో కన్వనర్ అంజత్ టిఆర్ఎస్ లీడర్ ముబీన్ ముస్తఫా పాషా జహీర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి హుండీ లెక్కింపు



**భువనగిరి, జూలై 5 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా అనంతరం గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి హుండీ లెక్కింపును గురువారం ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. హుండీని 29 మార్చి 2023న సీజ్ చేయగా 5 జూలై 2023న సీజ్ తీసి లెక్కించడం జరిగింది. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో 3,69,360 రూపాయలు నగదు వచ్చినట్లు, బంగారం, వెండి రాలేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాసరెడ్డి, పీసీలు నరేష్, గణేష్, జనార్దన్, వీరయ్య, అర్చకులు వినయ్, బి ఎల్ ఎన్, అటెండర్ నిత్యానందం, ప్రకాష్, యాదగిరి, కళావతి, ఎల్లమ్మ, రాణి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా వనిత



**భువనగిరి, జూలై 5 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ భువనగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు గా దోనకొండ వనితను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరుకు కృషి చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీసుకుంట్ల సత్య నారాయణ, రాములు, సోమయ్య, రఘు బాబు, అభిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు



**ఆత్మకూరు (ఎం), జూలై 5 (మనం న్యూస్):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండలం కొరటికల్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు కోల విష్ణు గౌడ్ వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలుజారి తాటి చెట్టు పై నుండి కింద పడి నడుముకి, ఎడమ కాలు విరిగి తీవ్రగాయాలయ్యాయి. అతన్ని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భువనగిరి కి తీసుకు వెళ్లడం అక్కడి డాక్టర్లు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకువెళ్లలని సూచించడం జరిగింది. వారు నాగోలులోని సుప్రజ హాస్పిటల్కు తీసుకువెళ్లడం జరిగింది. అతని కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ, కేజీ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు కోరారు.

# రైతులకు సహకార సంఘాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## – పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్



హుజూర్‌నగర్,జూలై5,మనంన్యూస్‌: పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు బుధవారం సర్వసభ్య సమావేశం అధ్యక్షులు యరగాని శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సోసైటి ద్వారా రైతులకు అవసరమగు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్రపరికరాలు సబ్సిడీపై అందిస్తున్నారని, స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోసైటి పాలకవర్గంలోని డైరెక్టర్ ఇందిరాల పాపయ్య మతి చెందగా ఆయన స్థానంలో భార్య ఇందిరాల లక్ష్మి డైరెక్టర్‌గా పాలకరవ్గ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు కంచెర్ల మధుసూధన్‌రెడ్డి, దేవరం మల్లిశ్వరి, కందుల పద్మ, జక్కుల మల్లమ్మ, దుగ్గి బ్రహ్మం, జక్కుల నరేందర్, సీఈవో నరేందర్, రైతులు, కార్యాలయ సిబ్బంది ఆల్వాల ఉపేందర్, కాసాని నరేష్‌లు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

## – నల్గొండ పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి నరేందర్‌గౌడ్



**హుజూర్‌నగర్,జూలై5,మనంన్యూస్‌:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ అధికారమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సైనికులా పనిచేయాలని నల్గొండ పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి నరేందర్‌గౌడ్ అన్నారు. నల్గొండలో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ సమావేశానికి హుజూర్‌నగర్ టీడీపీ శ్రేణులు నరేందర్‌గౌడ్ నాయకత్వంలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నల్గొండ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నల్గొండ తరలివెళ్ళినవారిలో టీడీపీ నాయకులు యలక వెంకటేశ్వర్లు, పొందూరు సత్యనారాయణ, ఐల వెంకన్న, దొంతగాని సోములు, వెంకటేశ్వర్లు, బత్తిని నాగరాజులు ఉన్నారు.

# హరితహార లక్ష్యం పూర్తి చేయాలి

## – ఎంపీపీ పార్వతికొండానాయక్



**మఠంపల్లి,జూలై5,మనంన్యూస్‌:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహార కార్యక్రమంలో భాగంగా మండలంలో 100శాతం లక్ష్యంగా మొక్కలు నాటాలని ఎంపీపీ పార్వతికొండానాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో హరితహారం కార్యక్రమంపై సమీక్ష జరిపారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన ప్రతిమొక్కను సంరక్షించుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణలో ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానకిరాములు, ప్రత్యేక అధికారి సందీప్, ఎంపీవో ఆంజనేయులు, ఏపీవో ఉమ, ఏపీఎం సౌజన్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో, గ్రీన్‌వుడ్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## – బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు సుందరయ్య



**హుజూర్‌నగర్,జూలై5,మనంన్యూస్‌:**

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, గ్రీన్‌వుడ్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య బుధవారం జిల్లా విద్యాశాఖ, మండల విద్యాశాఖ అధికారులకు, కలెక్టర్‌కు, మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్, ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు. శ్రీ చైతన్య టెక్నో, గ్రీన్‌వుడ్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజు వసూలు చేయడమే కాకుండా నిబంధనలకు విరుద్దంగా పాఠశాలలనే పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫాంలు అమ్ముతున్నారని, స్కూల్ బస్సులలో పరిధికి మించి విద్యార్థులను ఎక్కిస్తున్నారని, క్లాస్‌రూంలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఈ రెండు పాఠశాలలపై సంబంధిత శాఖ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### – కల్తీ విత్తనాలు అమ్ముతున్న 7దుఖాణాలు సీజ్



**గరిడేపల్లి,జూలై5,మనంన్యూస్‌:** మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో విత్తనాల తయారీ కేంద్రాలపై బుధవారం వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో కల్తీవిత్తనాలు, నాణ్యత లేని విత్తనాలు అమ్ముతున్న 7 దుఖాణాలను గుర్తించి సంబంధిత యాజమానులపై కేసు నమోదు చేసి అట్టి దుఖాణాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీ రామారావునాయక్‌లు మాట్లాడుతూ.... నకిలీవిత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అమసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. విత్తనాల తయారీ కేంద్రాలకు తప్పనిసరిగా అనుమతులు ఉండాలని, ప్రభుత్వం సర్టిఫైడ్ చేసిన విత్తనాలనే అమ్మాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారి ప్రీతంకుమార్, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఏఈవోలు పాల్గొన్నారు.

## యోగ ద్వారా మానస్సు ప్రశాంతంగా ఉంటుంది




**నల్గొండ, జులై 6 ( మనం న్యూస్ ):**యోగా ద్వారా మానసిక శారీరక రుగ్మతలను తొలగించవచ్చని తద్వారా మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని ఐబిసి ఛానల్ ఎండి ఏచూరి శైలజ అన్నారు. బుధవారం స్థానిక శ్రీనగర్ కాలనీలోని రోడ్ నెంబర్ 4 లో బోధి యోగ అండ్ ఫిట్నెస్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకంగా అణువుగా ఉండే విధంగా యోగా సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకొని ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. బోధి యోగ సెంటర్ నిర్వాహకురాలు నామిరెడ్డి సుష్మ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఎక్కువ శాతం ప్రజలు షుగర్ బిపి థైరాయిడ్ లాంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, అందుకు ప్రతి ఒక్కరు యోగా సాధన చేసి ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని అన్నారు. ఉదయం 5 గంటల నుంచి ఏడు గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు అనిత కవిత స్వాతి మౌనిక శ్రీనగర్, రాఖీల్స్ కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన యోగ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.

## ఈనెల 9న బ్రహ్మా గర్జన సభను జయప్రదం చేయండి

### – బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కన్వీనర్ వనం కృష్ణవేణి

**నేలకొండపల్లి, జులై 6 ( మనం న్యూస్ ):**

ఈనెల 9వ తేదీన హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగే మానవ హక్కుల పరిరక్షణ, అర్చకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బ్రహ్మ గర్జన సభను జయప్రదం చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం కన్వీనర్ వనం కృష్ణవేణి పిలుపునిచ్చారు. బుధవారం నేలకొండపల్లి పట్టణంలో జరిగిన సంఘం సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాలొన్నారు. ఈ సమావేశంలో బ్రహ్మ గర్జన ఉమ్మడి ఖమ్మం జిల్లా కో కన్వీ నర్ గాయత్రి, బ్రాహ్మణ సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఇంగువ రామకృష్ణశర్మ, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కాండూరి ఆదిత్య, సరస్వతి కుమార్, శ్రీధర్ , పెం డ్యాల గోపాలకృష్ణమూర్తి, పురాణం దివాకర్ శర్మ, నాగమూర్తి, తుంగతుర్తి కోటేశ్వరరావు, చల్లా హరనాధ్ బాబు, కాండూరి నర్సింహ చార్యులు తుపురాణి మదుసూదనచార్యులు పాల్గొన్నారు.